

మాధవపట్నంలో గడప గడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

మండలంలోని మాధవపట్నంలో శుక్రవారం 192వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పెద్దాపురం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ దవులూరి దొరబాబు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఎంపిసి చైర్మెన్, మాజీ ఎంపిపి మేడిశెట్టి వీరభద్రం, గ్రామ సర్పంచ్ మేడిశెట్టి సుగుణమ్మ, మేడిశెట్టి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలుపంపిణీ చేస్తున్న దొరబాబు

రైతులకు దూరంగా

'ఆత్మ' యోజన

- నిలిచిన పథకం సేవలు
- సూచనలిచ్చేవారు కరువు
- సాంకేతిక పరిజ్ఞానానికి దూరమవుతున్న రైతులు
- పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి,చైతన్య వంతులను చేయాలనే ఉద్దేశంతో కేంద్రం ప్రవేశపెట్టిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) పథకం సేవలు నిధుల కొరతతో కొంతకాలంగా నిలిచిపోయాయి. వ్యవసాయంలో మెళకువలను నేర్పి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేవారు కరువయ్యారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఉమ్మడి జిల్లా రైతాంగం సాంకేతిక పరిజ్ఞానానికి దూరమవుతున్నారు. 2014లో ఆత్మ పథకాన్ని ప్రవేశపెట్టగా దీని నిర్వహణకు ప్రత్యేక కమిటీలను గతంలో ఏర్పాటు చేశారు. జిల్లా కమిటీలో కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా వ్యవసాయ అధికారి కన్వీనర్‌గా ఉంటారు. గతంలో డివిజన్ స్థాయిలో ఈ కమిటీలు ఏర్పాటు చేశారు. కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ప్రతీ సంవత్సరం సుమారు 6లక్షల ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న తదితర వ్యవసాయ పంటలు, 4.25 లక్షల ఎకరాల్లో కొబ్బరి, జీడిమామిడి, ఆయిల్‌పామ్, మామిడి, అరటి, కర్రపెండలం, కాయగూరలు, పూలు, పసుపు, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. ఎక్కువగా వరి పండుతుంది. దాదాపు 5 లక్షల మంది రైతులున్నారు.

అవగాహన కరవు

ఈ పథకంలో అధికారులు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి యంత్రాలతో ప్రదర్శనలు నిర్వహించి రైతులకు సాంకేతికతపై అవగాహన కల్పించేవారు. వ్యవసాయ దాని అనుబంధ శాఖల్లో సాంకేతిక పరంగాగా వచ్చే పలు మార్పులకు సంబంధించిన అంశాలు అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తారు. కొత్త పంటల సాగు, రైతులే ప్రయివేటుగా యంత్రాలు కొనుగోలు చేసినా వాటిపై అవగాహన కల్పించేవారు కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఆత్మ పథకానికి గత నాలుగేళ్లుగా నిధులు అరకొరగా మాత్రమే విడుదల అవుతున్నాయి. గతంలో ఏడాదికి అవగాహన సదస్సులు, ప్రదర్శన క్షేత్రాలకు సుమారు రూ. ఒక కోటి నిధులు విడుదలయ్యేవి. అయితే ప్రస్తుతం వస్తున్న నిధులు జీతాలకే సరిపోతున్నాయని అధికారులు తెలిపారు. వైపు సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తుండడంతో ఆత్మ సేవలు మరుగున పడిపోయాయి.



అవగాహన కల్పించే వారు లేరు

ఆత్మ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ రైతులను చైతన్యవంతం చేసేందుకు సదస్సులు, ప్రదర్శనలు గతంలో నిర్వహించే వారు. సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించేవారు. వ్యవసాయాధికారులు పట్టించుకోకపోవడంతో ఆత్మ పథకం ఉందన్న విషయమే చాలా మంది రైతులకు తెలియడం లేదు.

- వాకపల్లి వెంకట్రావు, రైతు, సుంకరపాలెం, తాళ్లరేవు మండలం

అండగా ఉంటాం

- పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూస్తాం
- శృంగవృక్షం బాధితులకు పరామర్శ
- రాష్ట్ర ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్ బాధితులకు భరోసా కల్పించారు. శుక్రవారం తొండంగి మండలంలోని శృంగవక్షం, తొండంగి గ్రామాల్లో కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్ తదితరులతో కలిసి ఆయన పర్యటించారు. శృంగవక్షంలో అమ్మవారి జాతర సందర్భంగా ఇటీవల జరిగిన ఘర్షణల్లో మృతిచెందిన నడిపల్లి రాము కుటుంబాన్ని పరామర్శించారు. గ్రామంలోనే 5 సెంట్ల ఇంటి స్థలం పట్టాను మృతుని తల్లిదండ్రులకు అందించారు. ఈ సందర్భంగా విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించారు. బాధిత కుటుంబ సభ్యులు అధైర్యపడొద్దని, తాము అండగా ఉంటామన్నారు. కేసుకు సంబంధించి నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపేందుకు బాధ్యతతో ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఓ అమాయకుడిపై దాడిచేయడం దారుణమని, దాడితో సంబంధమున్న అందరిపైనా కేసు నమోదు చేసి, అరెస్టు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం ప్రకారం బాధితులకు అందాల్సిన పరిహారానికి అదనంగా పరిహారం అందించేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు వెల్లడించారు. బాధితులకు పూర్తిన్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దాడిలో గాయపడిన వారికీ పరిహారం అందించేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు వెల్లడించారు. జెసి ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి చట్టం పరిధిలో బాధిత కుటుంబానికి అందాల్సిన పరిహారం రెండు, మూడు రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో జమవుతుందన్నారు. అదే విధంగా ఇంటి స్థలమే కాకుండా ఇల్లు కూడా మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ భూమి, ఉద్యోగం కూడా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. పిల్లల చదువుకు సంబంధించి అవసర మైన సహాయం చేయనున్నట్లు వెల్లడించారు. అడిషనల్ ఎస్పి పి శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శృంగవక్షం, తొండంగి గ్రామాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే కేసుకు సంబంధించి 11 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఘటనకు సంబంధించి విచారణ జరుగు తోందని ఇంకా ఎవరైనా ఉంటే వారిని కూడా అరెస్టు చేయనున్నట్లు తెలిపారు. ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ వెంట సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జె.రంగలక్ష్మీదేవి, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



బాధితులకు ఇళ్ల స్థలం పట్టా అందజేస్తున్న ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ విక్టర్, జెసి ఇలాక్కియా

తునిలో మెగా వైద్య శిబిరం

627 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ఘనంగా మంత్రి రాజా పుట్టిన రోజువేడుకలు

ప్రజాశక్తి - కోటనందూరు

: రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా పుట్టినరోజు వేడుకల సందర్భంగా దాడిశెట్టి శ్రీనివాసు, తుని మున్సిపల్ చైర్ పర్సన్ ఏలూరి సుధారాణి బాలు, తుని పట్టణ వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం సాయి ఫంక్షన్ హాల్ లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ ముఖ్యఅతిథిగా కేక్ కట్ చేసి ప్రారంభించారు. రాజమండ్రి తుని , ప్రాంతాల నుంచి ప్రముఖ వైద్య నిపుణులు 27 మంది వైద్యులతో, శిబిరం ఏర్పాటచేసి కంటి పరీక్షలో, డెంటల్ వైద్య పరీక్షలు , ఇతర పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం, అర్హులైన పేదలందరికీ వస్త్ర దానం చేశారు. ఈ మెగా వైద్య శిబిరంలో627 మంది వైద్య పరీక్షలు నిర్వహించుకో 406 మంది రక్తదానం చేశారు.211 మంది అవయవ దానానికి రిజిష్టర్ చేయించుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సోడిశెట్టి సత్య నాగేశ్వరరావు, పోతల సూర్యమణి, పోతల లక్ష్మణ్, రేలంగి రమణ గౌడ్ , షేక్ క్వాజా, కోటనందూరు మండల అధ్యక్షుడు లగుడు శ్రీనివాస్, చింతకాయల చినబాబు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువ నాయకుడు దాడిశెట్టి శ్రీనివాసు

ఆక్రమణల చెరలో బస్ షెల్టర్

ప్రజాశక్తి - కోటనందూరు

కోటనందూరులో బస్సు సెంటర్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాకినాడ, అనకాపల్లి జిల్లాలకు సరిహద్దు ప్రధాన బస్సు షెల్టర్ కోటనందూరు లో ఉంది. సుమారుగా రోజు 35 గ్రామాల ప్రజలు తమ రాకపోకలను సాగిస్తూ ఉంటారు. తుని నర్సీపట్నం, కాకినాడ ,డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సులు నిమిషాలకు రాకపోకలు సాగిస్తాయి. విద్యార్థులు, ప్రయాణికులు ఆసుపత్రికి వచ్చే రోగులతో బస్సు షెల్టర్ కిటకిటలా డుతుంది. ప్రయాణికులు ఎండకు ఎండి వర్షానికి తడుస్తూ రోడ్లపైనే నిలబడి ఉండవలసిన పరిస్థితి దాపురించిందని విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆర్‌టిసి బస్సు చార్జీలు పెంచడం పైన దృష్టి సారిసోతందని, ప్రయాణికుల కోసం బస్సు షెల్టర్లను ఏర్పాటు చేసిన వాటి పరిస్థితులను మాత్రంచ పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు . బస్సు షెల్టర్ లో విచ్చలవిడిగా వివిధ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తూ వేలాది రూపాయలు వారి సంపాది స్తున్నప్పటికీ వారిపై చర్యలు తీసుకోకపోవడం పలు అను మానాలకు దారి తీస్తోందని ఆరోపిస్తున్నారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న ఖాళీ స్థలాలను వీరు విడిచి పెట్టడం లేదు. దీనితో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ఎదురుగా వస్తున్న వ్యాన్ తప్పించిపోయి మోటార్ సైకిల్ ఢీకొన్న ప్రమాదంలో యువతి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. ఆర్‌టిసి బస్సు షెల్టర్ లో వ్యాపారి కార్యకలాపార సాగిస్తున్న వారిని ఖాళీ చేయించి ప్రయాణికులకు కూర్చోవడానికి సౌకర్యార్థంగా ఉంచాలని ప్రయాణికులు కోరుతున్నారు .



కోటనందూరు బస్ షెల్టర్ లో వ్యాపార కార్యకలాపాలు

చరిత్ర గల పార్టీ కాంగ్రెస్

పన్ను బకాయి నోటీసుపై నులుకుర్తి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి పన్ను బకాయి నోటీసుపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నులుకుర్తి వెంకటేశ్వరరావు స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ అంటే ఒక చరిత్ర కలిగిన పార్టీ అని ఎన్నో వందల వేల మంది నాయకులను తయారు చేసిన ఘనత ఉన్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (కళా వెంకటరావు భవనం) తాళం వేస్తామని, జప్తు చేస్తామని నోటీసులు ఇస్తే చూస్తూ ఊరుకోమని తనలాంటి నాయకులు ఇంకా కాంగ్రెస్ పార్టీలో ఉన్నంత కాలం పార్టీ కార్యాలయంపై ఈగను కూడా వాలనీయమని, నులుకుర్తి అన్నారు. కాకినాడ కార్పొరేషన్ అధికారులకు చిత్తశుద్ధి ఉంటే ఇంకా లక్షలు కోట్లు బకాయిలు ఉన్న వాటికి కూడా నోటీసులు ఇచ్చి జప్తు చేయాలని సవాల్ విసిరారు. ఏది ఏమైనా తమ పార్టీ కార్యాలయానికి ఆస్తి పన్ను బకాయి ఉండటం వాస్తవమని అసలు 12, లక్షలు అయితే దానికి వడ్డీ 31, లక్షలు కట్టమనడంపై తమ పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుతం ఉన్న నాయకులతో చర్చింస్తామన్నారు. ప్రభుత్వం తెచ్చిన ఒన్ టైమ్ సెటిల్ మెంట్ తమ పార్టీ కార్యాలయంతరపున కొంత మొత్తం ఉండగా, నాయకుల సహకారంతో కొంత మొత్తం, మిగిలిన బేలన్స్ తమ నాయకుడు మాజీ కేంద్ర మంత్రి పళ్ళంరాజు సహాయంతో బకాయి మార్చి నెలలో కడతామని అన్నారు అలాగే కార్పొరేషన్ అధికారులు మిగతా వారి వద్ద నుండి బకాయిలు వసూలు చేసి కాకినాడ నగరాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.



పెద్దాపురంలో కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు

అమర వీరులను స్మరిస్తూ కాగడాల ప్రదర్శన

ప్రజాశక్తి - పెద్దాపురం

భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 92 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రాత్రి డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, సిఐటియు, పిఎన్ఎం, ఐద్వా, యుటిఎఫ్, మన పెద్దా పురం ఫేస్బుక్, ఎస్ ఎంఎస్‌ల ఆధ్వర్యంలో 92 కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక నువ్వుల గుంట వీధి సెంటర్‌లోని భగత్ సింగ్ విగ్రహం వద్ద నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పలు వీధులు మీదుగా మెయిన్ రోడ్ లో కొనసాగింది. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు,దాడి బేబీ,చింతల సత్యనారాయణ, తైనాల శ్రీను, గూనూరు రమణ, కరణం అప్పారావు, నీలం శ్రీను, యుటిఎఫ్ నాయకులు కట్టమూరు సూరి బాబు, శివశంకర్ ,ప్రజానాట్య మండలి నాయకులు కృష్ణ, సత్యనారాయణ, డివైఎఫ్ఐ నాయకులు యాసలపు రమేష్, బళ్ల సతీష్, ఐద్వా నాయకులు అరుణ, ఉమామహేశ్వరి, సావిత్రి, కళాశాల అధ్యాపకులు రాజ కుమార్, లక్ష్మి, కార్మిక నాయకులు పెంటయ్య, నాగు, రేలంగి వెంకటరావు, రాజేష్‌కుమార్, సూరిబాబు, శ్రీనివాస్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

దళితులపై దాడి ఘటనపై చర్యలు తీసుకోవాలి


ప్రజాశక్తి - పిఠాపురం

తొండంగి మండలం శంగవక్షంలో గ్రామంలో దళితులపై దాడి చేసి దళిత యువకుడు రాము మృతికి కారకులైన వారిపై చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు శుక్రవారం ఒక ప్రకటలో డిమాండ్ చేశారు. ఈ సంఘటనలో రాము(22) అనే యువకుడు చనిపోవాడం దారుణమని ఇటువంటి దాడులను సిపిఎం ఖండిస్తోందన్నారు. దాడికి పాల్పడిన వారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాని అలాగే చనిపోయిన రాము కుటుంబానికి రూ50 లక్షలు, ఐదు ఎకరాల భూమి ఇళ్ల స్థలం ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాని గాయపడిన వారికి రూ ఐదు లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోనేటి రాజు, కరణం విశ్వనాథం, కె.నాగేశ్వరరావు, కె.చిన్న, మణిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


పద్మశ్రీ పురస్కారం కాకినాడ ప్రజలకు అంకితం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ పురస్కారాన్ని కాకినాడ నగర ప్రజలకు అంకితం చేస్తున్నట్లు కిరణ్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ అన్నారు శుక్రవారం ఆయన పద్మశ్రీ పురస్కారాన్ని స్వీకరించి కాకినాడ చేరుకున్న నేపథ్యంలో నగరానికి చెందిన ప్రముఖులు ఆయనకు భారీగా స్వాగతం పలికారు. స్థానిక అచ్చంపేట సెంటర్ నుండి ఎపిఎస్‌పి భానుగుడి మీదుగా శ్రీనగర్‌లో ఉన్న కిరణ్ కంటి ఆసుపత్రి వరకు ఆయనకు స్వాగత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సెయింట్ ఆంటోనీ విద్యార్థిని విద్యార్థులు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ పై పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తనకు లభించిన ఈ అత్యుత్తమ గౌరవాన్ని కాకినాడ నగర ప్రజలకు, కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యరకు సిబ్బందికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు. పద్మశ్రీ అవార్డు రావడానికి సహకరించిన వారందరికీ కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ద్వారంపూడి వీరభద్ర రెడ్డి, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, మాజీ మేయర్, కాకినాడ సిటీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సుంకర శివప్రసాన్నసాగర్, మాజీ కార్పొరేటర్లు రాగిరెడ్డి అరుణ్ కుమార్, నల్లబిల్లి సుజాత పాల్గొన్నారు.



పద్మశ్రీ శంకురాత్రి చంద్రశేఖర్‌కు స్వాగతం



సుంకరపాలెంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టేకుమూడి ఈశ్వరరావు



కాకినాడ జిజిహెచ్ అవగాహన సదస్సులో జిజిహెచ్ వైద్యాధికారులు

క్షయ నివారణకు కృషి

జిల్లా వ్యాప్తంగా ప్రపంచ క్షయ వ్యాధి నివారణ వారోత్సవాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రపంచ క్షయ వ్యాధి నివార దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాపంగా వైద్య ఆరోగ్య శాఖ, టిబి నివారణ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఫిహెచ్‌సిల, సిహెచ్‌ల వైద్య సిబ్బంది ర్యాలీలు నిర్వహించి బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవడం, ప్రభుత్వం అందించిన మందులు సక్రమంగా వాడడం ద్వారా క్షయ రోగం నివారించవచ్చని పజలకు అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రపంచ క్షయ నివారణాదినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ అధికారి అధ్వర్యంలో జిల్లా, క్షయ నివారణా కార్యాలయం, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా క్షయ నివారణ అధికారి, ఇన్‌ఛార్జ్ డిఎంహెచ్ఒ డి రమేష్, జిజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ డి. హేమలతా దేవి, జిల్లా మలేరియా అధికారి ఎస్.భాస్కరరావ్లులు అవగాహన ర్యాలీ ప్రారంభించినారు. జిజిహెచ్ నుంచి ర్యాలీగా వెళ్లి బాలాజీ చెరువు సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి టీ.బి. వ్యాధి నివారణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టి. బి అధికారులు, సిబ్బంది, నర్సింగ్, స్టూడెంట్స్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, జిజిహెచ్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, ఉగ్యోగులు పాల్గొన్నారు. **కాజులూరు** మండలం గొల్లపాలెం, దుగ్గుదురు, పేకేరు పిహెచ్‌సి వైద్యులు సౌజన్య, వై .సుప్రియ, జి .స్వాతి, దేవీ కుమారిల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సురేష్, పుష్పవల్లి, మాలతి ,దుర్గాదేవి,స్వాతి, కష్టవేణి ఆశ వర్కర్లు పాల్గొన్నారు. **గండేపల్లిలో** పిహెచ్‌సి వైద్యాధికారిని సౌమ్య ఆధ్వర్యంలో డాక్టర్ నరేష్, వైద్యసిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు **ఏలేశ్వరం** మండల వైద్యాధికారి డాక్టర్ శైలజ ఆధ్వర్యంలో ఏలేశ్వరంలో వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏలేశ్వరం లయన్స్ క్లబ్ సభ్యులు క్షయవ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎడివి ప్రసాద్, జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్, తాళ్లూరి బాలాజీ రావు, కోట శ్రీనివాస్ చక్రవర్తి, ఆరోగ్య విస్తరణ అధికారి భాస్కరరావు వైద్యులు భార్గవ్, తేజ, చిన్నారావు, సూపర్వైజర్ ఎస్‌వి రమణ ఏఎన్ఎంలు ఎం పి హెచ్ ఎస్‌లు పాల్గొన్నారు. **తాళ్లరేవు** మండలంలో విద్యార్థులతో కలిసి గాడిమొగ పి.హెచ్.సి., తాళ్లరేవు సి.హెచ్.సి. వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఇబ్రహీం నేతృత్వంలో తాళ్ళరేవు హైస్కూల్ విద్యార్థులతో మెయిన్ రోడ్‌పై ర్యాలీ నిర్వహించారు. తాళ్ళరేవు సిహెచ్‌సి వద్ద మెయిన్ రోడ్‌పై సిహెచ్‌సి డాక్టర్ శిరీష, డైరెక్టర్ బిల్లకుర్తి శ్రీనివాసరెడ్డి, గాడిమొగ పిహెచ్‌సి సిబ్బంది ఆంజనేయులు, రోజా,కుమార్, తాళ్లరేవు ఆశ వర్కర్లు మానవహారం నిర్వహించారు. **పెద్దాపురం** పట్టణంలో ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో డాక్టర్ మౌనిక,ఎన్వి రమణ,వై రాము,ఎన్ రామకృష్ణ, శ్రీనివాస్, విజయ్, నాగార్జున, భవ్య, శివ గణేష్ తదితరులు క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. **కరప** పిహెచ్‌సిలో వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ నాయక్ అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ ఆశ, వై.రత్నకుమారి, డి.గంగాధర్, కుమార్,లు, రాధాకష్ణ, సత్యనారాయణమ్మ, టిబి సిబ్బంది గోవిందరాజు, డేవిడ్ ఫార్మసిస్ట్ రమణ మూర్తి, సూర్యనారాయణ, చౌదరిలు 'మన పంతం - టిబి అంతం అనే నినాదంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. **జగ్గంపేట** మండలం రాజపూడిలో పిహెచ్‌సి డాక్టర్ శ్రీరామ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపిహెచ్ ఇఒ . ఆర్ నాగేశ్వరరావు హెల్త్ సూపర్ వైజర్లు, జగ్గంపేట సీనియర్ టిబి ల్యాబ్ సూపర్‌వైజర్, ఆర్.రామారావు, ఆశా వర్కర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.



పెద్దాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది

5న 'చలో ఢిల్లీ'కి తరలి రావాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీకి తరలిరావాలని వ్యవసాయ కార్మిక సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధి కూలీలకు, రైతులకు, ఎస్.సి., ఎస్‌టిలకు అన్యాయం చేస్తూ ఉపాధి కూలీలకు రూ. 30 వేల కోట్లు, రైతులు సబ్సిడీకు రూ. 60 వేల కోట్లు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులకు రూ. 9,000 కోట్లు కోతలు పెట్టిందన్నారు. ఆదాని, అంబానీ వంటి శతకోటీశ్వరులకు లాభాలు చేకూరుస్తూ రాయితీలు స్తుందని దీనిని నిరసిస్తూ ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం జరుగుతుందని దీనికి అన్ని వర్గాల ప్రజలు కదిలి రావాలన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సుంకరపాలెం, ఉప్పొంగల, తంగేడు పంపు, ఇంజరం గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు దుప్పి అదష్టదీపుడు, తణుకు రాజు, బీర వెంకటేశ్వరరావు, నేరేడుమిల్లి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి గర్భిణులకు భోజనాలు

తాళ్లరేవు : తాళ్ళరేవు సి.హెచ్.సి.కి వచ్చే గర్భిణులకు ప్రతి బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేయనున్నట్లు తాళ్ళరేవు లయన్స్ అధ్యక్షులు, తాళ్ళరేవు సి. హెచ్.సి. డైరెక్టర్ బి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తాళ్లరేవు సి.హెచ్. సి లో జరిగిన అభివద్ధి కమిటీ సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కీ.శే. లయన్ చిట్టూరి కృష్ణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సుమారుగా 100 మందికి భోజనం ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీనివాస రెడ్డి తెలిపారు. కార్యక్రమాన్ని ఏప్రిల్ 5వ తేదీన ఎంఎల్‌ఏ పొన్నాడ సతీష్ కుమార్ ప్రారంభించ నున్నట్లు ఆయన తెలిపారు.

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు


శ్రీరాంపురంలో క్లూస్ టీమ్‌తో గాలిస్తున్న పోలీసులు

దుర్గాంబిక ఆలయంలో 80 కాసుల బంగారం అపహరణ

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

శ్రీరాంపురం గ్రామంలో ఉన్న దుర్గాంబిక ఆలయంలో సుమారు 80 కాసుల ఆలయ ఆభరణాలు శుక్రవారం చోరీకి గురైనట్లు కొత్తపల్లి ఎస్ఐ రామలింగేశ్వరరావు తెలిపారు. అమ్మవారి కిరీటం, మంగళ సూత్రం, చేతి హస్తం, హుండీని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు తెలిపారు. సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు. దొంగలించిన హుండీని గ్రామ శివారు తుప్పల్లో గుర్తించామని తెలిపారు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

బైకు ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం మురారిలో రోడ్డు దాటుతుండగా వ్యక్తిని మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలో తీవ్ర గాయాలయినట్లు గండేపల్లి ఎస్ఐ వై.గణేష్‌కుమార్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు పత్తిపాడు మండలం రాచపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల రామకృష్ణ మురారి సెంటర్లో బస్సు కోసం వేచి చూస్తూ వాటర్ బాటిల్ కొనడానికి రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో రాజమండ్రి వైపు నుండి గండేపల్లి వైపుకు మోటార్ సైకిలను నిర్లక్ష్యంగా నడుపుతున్న వ్యక్తి రామకృష్ణను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో రామకృష్ణకు తలకు, కాళ్లకు గాయాలయ్యాయి. అతనిని కుటుంబ సభ్యులు రాజమండ్రి ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం రామకృష్ణ చికిత్స పొందుతున్నాడని, ఈ మేరకు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గణేష్‌కుమార్ తెలిపారు.


గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం

గుర్తు తెలియని వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలో స్థానిక బైపాస్ రోడ్ బల్లా ట్రేడ్ సెంటర్ భవనం వద్ద గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం శుక్రవారం లభ్యమైందని ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. 60 నుండి 65 సంవత్సరాల మధ్య వయసు, తెలుపు రంగు, ఐదున్నర అడుగుల ఎత్తు ఉంటుందని ఆమెను గుర్తుపట్టినవారు యానాం పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని ఎస్ఐ శేరు నూకరాజు కోరారు.

యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం నీలపల్లి గ్రామానికి చెందిన మల్లాడి మల్లాడి బాబి అన్న యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కోరంగి ఎస్ఐ పి.శ్రీనివాస్ కుమార్ తెలిపారు. నీలపల్లిలోని స్థానిక చెక్ పోస్ట్ సెంటర్‌కు చెందిన బాబీ తండ్రి మృతి చెందడంతో వేటకు వెళ్లి తానే కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే డ్రగ్స్, మద్యానికి బానిసైన బాబి గత పది రోజులుగా ఎక్కువగా మద్యం సేవిస్తుండడంతో తల్లి మందలించింది. తల్లి బయటకు వెళ్లిన సమయంలో ఇంటి దూలానికి ఉన్న ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ కుమార్ తెలిపారు.

యానాం వార్తలు


కుటుంబ సభ్యులతో కలిసి నిరసన తెలుపుతున్న ఓచర్ పెయిడ్ ఉద్యోగులు

వోచర్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలి
- కుటుంబ సభ్యులతో కలిసి సిబ్బంది నిరసన

ప్రజాశక్తి - యానాం

యానాం పుదుచ్చేరి వ్యాప్తంగా ప్రజా పనుల శాఖలో పనిచేస్తున్న ఓచర్ పెయిడ్ ఉద్యోగులు తమ వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ పుదుచ్చేరిలో తమ భార్య పిల్లలు, కుటుంబ సభ్యులతో కలిసి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో యానాం పిడబ్ల్యుడి కార్యాలయం వద్ద గత కొన్ని రోజులుగా నిరసన తెలియజేస్తున్న సిబ్బంది శుక్రవారం తమ కుటుంబ సభ్యుల పిల్లలతో కలిసి నిరసన తెలియజేశారు. పుదుచ్చేరి ప్రభుత్వం ప్రస్తుతం ప్రకటించిన రూ.15వేల జీతానికి అదనంగా రూ.3వేలు పెంచి రూ.18వేల జీతం ఇవ్వాలని, డైలీ రేటెడ్ చేయాలని, ఆ శాఖలో ఖాళీగా ఉన్న ఎంటిఎస్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, ఓచర్ పెయిడ్ ఉద్యోగుల కుటుంబ సభ్యులు వారి పిల్లలు పాల్గొన్నారు.


అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అశోక్

రీజెన్సీ ఫ్యాక్టరీ తెరిచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : ఎంఎల్ఎ

యానాంలో మూతబడిన వేలాది మందికి ఉపాధి కల్పించిన రీజెన్సీ సిరామిక్స్ ఫ్యాక్టరీని తెరిచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో కోరారు. సముద్రంలో ఒఎన్ జిసి సంస్థ రెండవ గ్యాస్ పైపులైను వేస్తున్న నేపథ్యంలో వేట నష్టపోతున్న యానాం మత్స్యకారులకు రావాల్సిన పరిహారం ఆలస్యం కావడంపై పుదుచ్చేరి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మత్స్యశాఖ మంత్రి లక్ష్మీనారాయణ సమాధానమిస్తూ యానాం ప్రాంత మత్స్యకారులకు సంబంధిత ఒఎన్‌జిసి సంస్థ నష్టపరిహారానికి సంబంధించి జిఒ ఈ ఏడాది ఫిబ్రవరి 15న జారీచేసిందన్నారు. పరిహారానికి మొత్తం 6,667 మంది దరఖాస్తు చేసుకున్నారని ఈ నేపథ్యంలో లబ్ధిదారుల దరఖాస్తులు పరిశీలనకు విలేజ్ విల్ఫేర్ కమిటీలను నియమించినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఆయా విలేజ్ లెవెల్ కమిటీల ద్వారా 50 శాతం విచారణ పూర్తయ్యిందన్నారు. మిగతా దరఖాస్తులు సైతం తనిఖీ చేసి దరఖాస్తుదారులకు పరిహారాన్ని ఆయా లబ్ధిదారుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తామని పేర్కొన్నారు. యానాంలో ఏళ్లతరబడి ఖాళీగా ఉన్న ఫిషరీస్ డైరెక్టర్ పోస్టు తదితరవాటిని భర్తీ చేయాలని ఎంఎల్ఎ అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దూరప్రాంత విద్యార్థుల కోసం క్యాంటిన్ ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనపథకంలో మధ్యాహ్న పథకంను అక్షయపాత్ర ద్వారా ఇప్పటికే పుదుచ్చేరిలో అమలు చేస్తున్నారని యానాంలో అన్ని పాఠశాలలో అక్షయ పాత్ర పథకంను అమలు చేయాలని ఎంఎల్ఎ అశోక్ కోరారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి, డిడి రవిశంకర్

క్షయ నివారణపై అవగాహన ర్యాలీ

యానాం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నివారణపై శుక్రవారం అవగాహన ర్యాలీని ఆర్ఎఒ మునిస్వామి ప్రారంభించారు యానాం ప్రధాన వీధులలలో ర్యాలీ నిర్వహించి క్షయ వ్యాధి నివారణపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్లు క్షయ వ్యాధి లక్షణాలను వివరిస్తూ, నివారణకై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యశాఖ అధికారి డి.రవిశంకర్, ఎడి సన్యాల్, వేణు గోపాల్ రాజు,ఖాన్,ఆశా వర్కర్లు, నర్సులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా పిసిఎస్ అధికారి గోయల్

యానాం నియోజకవర్గంలో గవర్నర్ ఆదేశాల మేరకు నూతన మున్సిపల్ కమిషనర్‌గా పిసిఎస్ క్యాడర్ అధికారి ద్విజ్ గోయల్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ వర్మ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 21న అసెంబ్లీ సమావేశాల్లో స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రస్తుత కమిషనర్‌ను ఉద్దేశించి అసెంబ్లీలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అశోక్ గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్, సిఎం రంగసామి, స్పీకర్ సెల్వంలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రకృతి విపత్తులపై నేడు మాక్ డ్రిల్

ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై శనివారం స్థానిక బీచ్ రోడ్‌లో భారత్ మాత విగ్రహం వద్ద ఉదయం 10 గంటలకు మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్లు ఆర్ఎఒ మునిస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ ఏ ఓ మునిస్వామి ఆరోగ్య,ఫైర్, పోలీస్,ఎన్డిఆర్ఎఫ్ తదితర సిబ్బందితో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు.

ఘనంగా పోలేరమ్మ జాతర

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 2వ వార్డు పరిధిలోని బొమ్మల గుడి వీధిలో ఉన్న పోలేరమ్మ అమ్మవారి జాతర శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జానపద కళా రూపాలు ప్రదర్శించారు. కౌన్సిలర్ ఆకుల కృష్ణ బాపూజీ, వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - యానాం

యానాం శివారు సావిత్రి నగర్ రోడ్డులో ఆర్ఐటి వద్ద శుక్రవారం రాత్రి ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తాళ్లరేవు మండలం గాడిమొగకు చెందిన జగడం నూకరాజు(40) భార్యతో సత్యవేణితోకలిసి బైక్‌పై వెళ్తున్నారు. ఆర్ఐటి వద్దకు వచ్చేసరికి సావిత్రి నగర్‌కు చెందిన దోమ సత్యం వేగంగా వచ్చి వీరి బైకును ఢీకొన్నాడు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి మృతి చెందాదు. సత్యవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ శేరు నూకరాజు, ట్రాఫిక్ ఎస్ఐ పువ్వల వీరభద్రస్వామి తెలిపారు.

శ్రీరామచంద్రమూర్తి మరణం తీరని లోటు


ప్రజాశక్తి - తాళ్లరేవు

డిసిసిబి మాజీ చైర్మన్ ఆకాశం శ్రీరామచంద్ర మూర్తి మరణం తీరని లోటని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు అన్నారు. కీ.శే.ఎన్టీ రామారావు హయాంలో ఏకగవాక్ష విధానంలో ఆకాశం శ్రీరామచంద్రమూర్తి తూర్పుగోదావరి జిల్లా (డిసిసిబి) చైర్మన్ గా విధులు నిర్వహించి పలువురి మన్ననలు పొందారని తెలిపారు. ఆయన గుండెపోటుకు గురై మరణించడం బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట పోతుల సుధాకర్ ఉన్నారు.

గోవలంక ఏటిగట్టుపై ప్రమాదం : నలుగురికి గాయాలు.

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు మండలం గోవలంక ఏటిగట్టుపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. యానం నుండి జొన్నాడ వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి గోవలంక వద్ద ఏటిగట్టు పైనుంచి కిందకు జారింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు యానాం జి.జి.హెచ్. కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


నైరోస్ టెక్నాలజీస్‌తో ఒప్పందం కుదుర్చుకుంటున్న ఆదిత్య ప్రిన్సిపాల్

'ఉద్యోగ గమ్యం చేరుకోవడం'పై శిక్షణ

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో కాకినాడ నైరోస్ టెక్నాలజీస్ వారి సౌజన్యంతో "ఉద్యోగ గమ్యాన్ని చేరుకోవడం' అనే అంశం పై ఒకరోజు శిక్షణా తరగతిని ఆ కంపెనీ అధినేత మంగళం పల్లి పవన్ కుమార్ నిర్వహించారు. నవీనయుగంలో విద్యార్థులు తమ ఉద్యోగ గమ్యాన్ని త్వరగా ఎలా చేరుకోవడం, అందులోని మెళకువలను వివరించారు. ఈ సందర్భంగా ఆదిత్య ఇంజ నీరింగ్ కాలేజీ నైరోస్ టెక్నాలజీస్‌తో ఎంఒయు కుదుర్చుకుంది. శిక్షణాశిబిరం ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస రెడ్డి, డీన్ అకడమిక్స్ ఎస్.రమాశ్రీ, విభాగధిపతి ఎ. వానతి, ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం 180 మంది విద్యార్థులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చైర్ పర్సన్ తులసి మంగతాయారు

విద్యతోనే ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్య ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని,ప్రతి విద్యార్థి విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు విద్యార్థుళకు సూచించారు. స్థానిక జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్లో 10 వ తరగతి చదువుతున్న119 మంది విద్యార్థులకు పరీక్షా సామగ్రిని ఆమె తులసి మంగ తాయారు పంపిణీ చేశారు. శుక్రవారం కొప్పుల వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాశీలవారి వీధిలోని వెలమ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో చైర్ పర్సన్ మంగతాయారు మాట్లాడారు. ఈ సందర్భంగా హై స్కూల్ అభివద్ధి కమిటీ చైర్మన్ అల్లు ప్రసాద్ మాట్లాడుతూ కొప్పుల వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా దాతలు పప్పుల బుజ్జి,యాళ్ల వీరబాబు,తైనాల శ్రీనులు ఈ సామగ్రిని సమకూర్చారన్నారు సమావేశంలో వైద్యాధికారి శిరీష, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, డైరెక్టర్లు లోవ కుమారి, లక్ష్మీనారాయణ, వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు నూకరాజు, కమిటీ సభ్యులు బండారు సుధీర్ కుమార్, దుర్గాప్రసాద్, బొడ్డు రాజు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తలను విడిగా సేకరించాలి

- డిఎల్‌పిఒ వై అమ్మాజీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ప్రతీ గ్రామంలో తడిచెత్త పొడిచెత్తను వేరు చేసి కంపోస్టు తయారీ కేంద్రాలకు తరలించాలని కాకినాడ డివిజనల్ పంచాయితీ అధికారి వై అమ్మాజీ పిలుపునిచ్చారు. ఉండూరు గ్రామంలో ఎంపిక చేసిన లోకల్ ట్రైనింగ్ సెంటర్‌లో శుక్రవారం రెండో రోజు ఎంపిక చేసిన ఎఫ్‌కెపాలెం, చిత్రాడ తొండంగి, ఎవి నగరం గ్రామాలకు ఇన్‌చార్జి ఇవోపిఆర్డీ శ్రీహరి అధ్యక్షతన జరిగిన శిక్షణా తరగతుల్లో డిఎల్‌పిఒ అమ్మాజీ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి, తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి సంపద కేంద్రాలకు తరలించాలని చెప్పారు. శిక్షణకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, సిబ్బంది, తొండంగి ఇవోపిఆర్డీ ఎన్ సత్య ప్రసాద్, ఉండూరు గ్రామ సర్పంచి సత్యాడి ధనలక్ష్మి, ఉప సర్పంచి కొప్పిరెడ్డి రాధాకృష్ణ, గ్రామ కార్యదర్శులు కుమార్ రాజా, బుల్లియ్యకాపు, పంచాయితీల సిబ్బంది, క్లాపు మిత్రలు,తదితరులు మొత్తం 48 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తడిపొడి చెత్తసేకరణపై గ్రామంలో ఎలా సేకరించాలో ప్రయోగాత్మకంగా వివరించారు.



రెండో రోజు శిక్షణకు హాజరైన పంచాయితీల సర్పంచిలు, సిబ్బంది

దళిత చైతన్య వేదిక సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడానికి కుల మతాలకు అతీతంగా దళిత చైతన్య వేదిక చేస్తున్న సేవలు అభినందనీయమని రిటైర్డ్ ఎంఇఒ జొన్నలగడ్డ గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం సాకుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దళిత చైతన్య వేదిక పే బ్యాక్ టు ద సొసైటీ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వి.చక్రధర్‌రావు మాట్లాడారు. పరీక్ష సామగ్రి పంపిణీ హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, సమన్వయ కర్త బత్తుల జనార్ధనరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సోడదాసు బాబురావు, ప్రముఖ అంబేడ్కర్ రచనల విశ్లేషకులు చిలకపాటి శ్రీధర్, ఉపాధ్యాయులు ఉప్పే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.